తెలుగు దినపత్రిక
ప్రభాత jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 128
పేజీలు : 6
వెల : 4
మల్కాజిగిరి
శనివారం, 25-11-2023

ఏదీ తనంత తాను
నీ దరికి రాదు,
శోధించి
సాధించాలి,
అదే ధీరగుణం.
...శ్రీశ్రీ



## జయభేరి అక్షర తూటా



జింబాబ్వే లో ఉచితాలు అందించి....
జనాలు చిప్ప పట్టుకుని అడుక్కు తిన్నరు....

అమెరికాలో రెండే రెండు పార్టీలు మంచి పాలన చేస్తూ
అగ్ర రాజ్యంగా అవతరించింది...

మరి... మన దేశంలో వందల పార్టీలు
గల్లీ నుండి ఢిల్లీ వరకు నాయకులు..

ఇప్పుడు తెలంగాణలో ఎన్నెన్ని రంగు పార్టీలో
ఎంతమంది నాయకులో...

ఉచితాలు అంటూ ఉదర గొట్టే పార్టీలు...
జనాల ఉసురు పోసుకుంటుంది...
జనాలు గొర్రెల్ల పతకాలకోసం ఎదురు చూస్తున్న వైనం చూస్తే
ఈ దేశం, ఈ రాష్ట్రం ఏమై పోతుందో...

...కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్

మీ మాటల తూటాలను మాకు పంపండి...
మా 'జయభేరి అక్షర తుటా' తో జతవుతుంది.
+91 9391 544 889

'జయభేరి' కౌంటర్ విత్ కడారి కామెంట్స్
... 2 లో





## సింగరేణి మన సొంత కంపెనీ
2 లో



## అభివృద్ధి చేసి చూపిస్తా
3 లో



2 లో

# బీఆర్ఎస్ పాలనలో కరువైన సంతోషం

సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ లో కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ విజయభేరి భారీ బహిరంగసభ లో ప్రసంగించారు. ప్రియాంక గాంధీ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎం మాట్లాడాలో, ఎవరి గురించి చెప్పాలో అది చెప్పాలని వచ్చాను. బిఆర్ఎస్ పాలనలో ప్రజలు ఎవరు సంతోషంగా లేరు, గౌరవెల్లి, గండిపల్లి, తోటపల్లి ప్రాజెక్టులు పూర్తయ్యాయా. ముఖ్యమంత్రి కేసీఆర్ దత్తత తీసుకున్న ముల్కనూర్ గ్రామంలో ఏమయిన అభివృద్ధి జరిగింది. స్థానిక ఎమ్మెల్యే భూ నిర్వాసితుల పక్షాన మాట్లాడడా, 10 సంవత్సరాలు గడుస్తున్న నియోజకవర్గ సమస్యలను పరిష్కరించాడా అని ప్రశ్నించారు. వడ్ల తూకంలో ఎక్కువ తరుగు తీస్తున్న స్థానిక ఎమ్మెల్యే ఏం చేశాడు. ఆయన కుటుంబ సభ్యులకు మంత్రి పదువులు ఇచ్చాడు కానీ, ఒక్కరికి కూడా ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వలేదు.

# కాంగ్రెస్ వచ్చేది లేదు సచ్చేది లేదు



జయభేరి, హైదరాబాద్

తెలంగాణ భవన్ లో ఆటో యూనియన్ కార్మికుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. కేటీఆర్ మాట్లాడుతూ 2014 నుంచి తెలంగాణ లో మార్పు వచ్చిందా లేదా? అప్పుడున్న భూమి ధరలు ఇప్పుడున్న భూమి ధరలు ఒక్కసారి గమనించండి. రైతులకు ఒక్క పైసా ఇవ్వని పార్టీలు ఇప్పుడు నేతలు చెప్తున్నారని మండిపడ్డారు.
విద్యార్థుల చదువులకోసం ఖర్చు పెడుతున్న ఏకైక రాష్ట్రం మనది. నిజంగా నిరుద్యోగులు అంటే కాంగ్రెస్ నేతలు మాత్రమే. వాళ్ళు పదవుల కోసం రాజకీయ నిరుద్యోగులు. ఉదయ్ పూర్ డిక్లరేషన్ అంటూ ఒక్క ఇంటికి ఒక సీటే అన్నారు. కానీ ఇంటికి ఇద్దరు అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. కెసిఆర్ అవినీతి పరుడు అంటున్నాడు రేవంత్ రెడ్డి. రేవంత్ రెడ్డి ఎవరు అవినీతి పరుడు కాదా? నోట్ల కట్టలతో దొరకిన చిల్లరగాడు రేవంత్ రెడ్డి. వాడు కూడా నీతులు చెప్తున్నాడు. ఆటో యూనియన్లను ఆదుకున్నది కేసిఆర్ మాత్రమే. 100 కోట్ల తో ఆటో కార్మికులను ఆదుకున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది లేదు సచ్చేది లేదు. ఓట్ల కోసం సర్కస్ ఫీట్లు చేస్తున్నారు కాంగ్రెస్ నేతలు. మెదక్ లో ఒకడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఒకడు 48 గంటల కరెంట్ ఇస్తా అని అంటున్నాడు. మనకు ఉన్నదే 24 గంటలు, కానీ 48 గంటల కరెంట్ ఎట్లా ఉంటదని అన్నారు.



# కాంగ్రెస్ గూటికి అబ్రహం


జయభేరి, హైదరాబాద్, నవంబర్ 24 :

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ ఎమ్మెల్యే డాక్టర్ అబ్రహం కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే టిక్కెట్ ను మొదట ఆయనకే ఖరారు చేశారు. కానీ చివరి క్షణంలో విజయుడు అనే నేతకు బీఫాం ఇచ్చారు. దాంతో అబ్రహం అసంతృప్తికి గురయ్యారు. ఇప్పుడు టీ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరి అధికార బీఆర్ఎస్కు షాకిచ్చారు. ఇటీవలే పార్టీలో చేరి ఎమ్మెల్సీగా ఎంపికైన చల్ల వెంకట్రామిరెడ్డి ఆలంపూర్ లో అబ్రహాంకు టిక్కెట్ వద్దని పట్టుబట్టారు. తన ఆధిపత్యాన్ని చాటేందుకు డాక్టర్ అబ్రహంకు బి ఫామ్ దక్కకుండా చేయడమే కాకుండా.. ఆయన వ్యక్తిగత సహాయకునిగా ఉండే విజయుడికి టికెట్ దక్కించుకున్నారు. దీంతో అబ్రహం తీవ్ర నిరాశకు గురయ్యారు. నామినేషన్కు ఒకరోజు ముందు విజయుడికి టికెట్ ప్రకటించడంతో అప్పటికే నియోజకవర్గం వ్యాప్తంగా ఎన్నికల ప్రచారం చేసిన అబ్రహం నిరాశకు గురయ్యారు. మౌనంగా ఉండడం తప్ప రాజకీయంగా నిర్ణయాలు తీసుకోలేని పరిస్థితిలో ఉన్నాను అంటూ ప్రకటించి సంచలనం సృష్టించారు. అప్పటినుండి మౌనంగా ఉన్న అబ్రహం ఇటీవల అలంపూర్లో నిర్వహించిన ముఖ్యమంత్రి కేసీఆర్ సభకు వెళ్ళలేదు.రిజర్వు నియోజకవర్గంలో పెత్తందార్ల ఆధిపత్యం ఏమిటి అని అధిష్టానానికి విజ్ఞప్తి చేసిన ప్రయోజనం లేకపోవడంతో ఆయన తన అనుచరులతో వరుసగా సమాజంలో చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అబ్రహంకు కాకుంటే టికెట్టు తన కుమారునికి ఇవ్వాలని కోరిన కేంద్రంలో రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఉన్న మంద జగన్నాథం డిమాండ్ను కూడా అధిష్టానం పరిగణలోకి తీసుకోలేదు. మంద జగన్నాథం కూడా కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. చల్లా వెంకట్రామిరెడ్డి తీరు , అధిష్టానం నిర్ణయంతో విసుగు ఎత్తిన పలువురు ముఖ్యమైన ప్రజాప్రతినిధులు, నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం డాక్టర్ అబ్రహం సైతం మాజీ ఎమ్మెల్యేలు సంపత్ కుమార్, కొత్తకోట ప్రకాష్ రెడ్డి తదితరులతో కలిసి హైదరాబాద్ వెళ్లి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో అలంపూర్ నియోజకవర్గ అధికార బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలినట్లయింది. ఇప్పటికే నలుగురు జడ్పీటీసీలు సహా మెజార్టీ బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ లో చేరిపోయినట్లయింది. ఎన్నికల సమయంలో ఇలా బీఆర్ఎస్ నుంచి నేతలు వచ్చి చేరడంతో.. కాంగ్రెస్ అభ్యర్థి సంపత్ కుమార్ విజయంపై మరింత ధీమాగా ఉన్నారు.

# బర్రెలక్కకు గన్ మెన్ ఇవ్వండి

జయభేరి, హైదరాబాద్, నవంబర్ 24 :

నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నుంచి స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న బర్రెలక్కకు (కర్నె శిరీష) భద్రత కల్పించాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఎన్నికలు పూర్తి అయ్యే వరకూ ఒక గన్ మెన్ ఆమె వెంట ఉండాలని, ఆమె నిర్వహించబోయే పబ్లిక్ మీటింగ్ లకు భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఈ సందర్భంగా హైకోర్టు ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. కేవలం గుర్తింపు ఉన్న పార్టీలకు మాత్రమే భద్రత కల్పించడం సరికాదని, ముప్పు ఉన్న ప్రతి అభ్యర్థికి సెక్యురిటీ ఇవ్వాలని హైకోర్టు నిర్దేశించింది. పోలీసుల బాధ్యత కేవలం కార్లు చెక్ చేయడం కాదని కీలక వ్యాఖ్యలు చేసింది. రెండు రోజుల క్రితం కొల్లాపూర్ లో ప్రచారం నిర్వహిస్తున్న బర్రెలక్కపై దాడి జరిగిన సంగతి తెలిసిందే. పెద్దకొత్తపల్లి మండలం వెన్నచర్ల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు బర్రెలక్కతో పాటు ఆమె తమ్ముడిపై కూడా దాడి చేశారు. ఆమె తమ్ముడిని తీవ్రంగా గాయాలపాలు చేశారు.ఈ దాడి నేపథ్యంలోనే తనకు 2 + 2 గన్ మెన్లతో భద్రత కల్పించాలని బర్రెలక్క తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేసింది. శుక్రవారం (నవంబరు 24) దీనిపై విచారణ జరిగింది. హైకోర్టుకు వెళ్లడానికి మద్దతుగా అంతర్జాతీయ న్యాయవాదుల సంఘం నాయకులు కావేట శ్రీనివాసరావు, కరణం



రాజేశ్, ఆదిత్య దొడ్డల అండగా ఉన్నారు. బర్రెలక్కకు రక్షణ కల్పించాలని ఎస్పీని కూడా కోరతామని అన్నారు.

# కార్లు, ఇళ్లు నజరానా

జయభేరి, హైబాద్, నవంబర్ 24 :

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచార పర్వం ముగియనున్న నేపథ్యంలో అభ్యర్థులందరి చూపు ఓట్ల కొనుగోలుపై ఉంది. అభ్యర్థులు కులాలు, మతాల వారీగా ఛోటామోటా నాయకులను ప్రసన్నం చేసుకోవడం ద్వారా ఓట్లు సాధించేందుకు యత్నిస్తున్నారు. ఒక వైపు తమ పార్టీ ఓటు బ్యాంకును కాపాడుకుంటూనే మరో వైపు ప్రత్యర్థి పక్షం వైపు నుంచి ద్వితీయ శ్రేణి నాయకులను తమ వైపు తిప్పుకునేందుకు అభ్యర్థులు ఆఫర్లు ప్రకటిస్తున్నారు. ప్రత్యర్థి పక్షాలకు చెందిన ద్వితీయ శ్రేణి నేతలు బలంగా ఉన్న చోట వారిని తమ వైపు తిప్పుకొని పార్టీ కండువా కప్పేందుకు యత్నిస్తున్నారు. ద్వితీయ శ్రేణి నేతలను తమ వైపు తిప్పుకోవడం ద్వారా వారి అనుచరుల ఓట్లను గంపగుత్తగా పొందాలని చూస్తున్నారు. కులాలు, మతాల వారీగా ఛోటామోటా నేతలు, గల్లీ, బస్తీ లీడర్లు, సంక్షేమ సంఘాల ప్రతినిధులను ఆకట్టుకునేందుకు వారికి అభ్యర్థులు వివిధ రకాల
మిగతా 2 లో



# ఎల్బీనగర్ స్థానికుడిదా.. స్థానికేతరుడిదా..
2 లో

jayabheridaily.com
ప్రభాత జయభేరి

▶▶ మొదటిపేజీ తరువాయి

## బీఆర్ఎస్ పాలనలో కరువైన సంతోషం

రాష్ట్రంలో ప్రాజెక్టుల నిర్మాణంలో చాలా అవినీతి జరిగింది, రైతుల రుణమాఫీ చెయ్యలేదు. రాజస్థాన్, ఛత్తీస్ ఘడ్, కర్ణాటక లో కాంగ్రెస్ రైతులకు రుణ మాఫీ చేసింది. ఆదానికి దేశంలో అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను మోడీ అప్పగిస్తున్నాడని అన్నారు. రైతు ఒక్కరోజులో 70 రూపాయలు సంపాదిస్తుంటే, అదాని మాత్రం 16 వందల కోట్లు సంపాదిస్తున్నారు. 10 సంవత్సరాలు బిఆర్ఎస్ పాలన చూశారు, ఇప్పుడు కాంగ్రెస్ రాష్ట్ర అభివృద్ధికి ఒక ప్రణాళిక తో మీ ముందుకు వచ్చింది. ఎంఐఎం తెలంగాణలో పుట్టిన పార్టీ దేశంలో వివిధ రాష్ట్రాల్లో 50, 60 సీట్లలో పోటీ చేస్తుంటే రాష్ట్రంలో 8,9 సీట్లకు ఎందుకు పోటీ చేస్తుంది. ఓవైసీ ఎప్పుడు రాహుల్ గాంధీ ని నిందిస్తారు, కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ప్రజలను రాహుల్ గాంధీ కలిశారు.బిఆర్ఎస్ బిజెపి ఎంఐఎం కాంగ్రెస్ను అధికారంలోకి రాకుండా అడ్డుకుంటున్నాయి, ఎందుకంటే వల్ల అవినీతి సొమ్మును బయటికి తీసి, ప్రజలకు పంచుతమని అన్నారు. సోనియామ్మ తెలంగాణ ఇచ్చింది కాబట్టి ఆమెను మీరు గౌరవిస్తారు. మహాత్మా గాంధీ నుండి ఇప్పటి వరకు మేము ప్రజల కోసం కొట్లడతున్నము. ప్రజల సంపద ప్రజలకే చెందలని కాంగ్రెస్ చూస్తుంది.కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారం లోకి రాగానే 6 గ్యారంటీ లు అమలు చేస్తాం. ఛత్తీస్ ఘడ్, కర్ణాటక రాష్ట్రాల్లో చేసి చూపించాం. హుస్నాబాద్ లో మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని అన్నారు. మీరు ఈ సారి కాంగ్రెస్ పార్టీని గెలిపించండి, కాంగ్రెస్ మీ అభివృద్ధి కోసం పాటుపడుతుంది. మీరు ఈ సారి కాంగ్రెస్ పార్టీని గెలిపించండి, 5 ఎండ్ల తరవాత వచ్చి నేను ఇదే వేదిక పైన ఎం చేశామో గర్వంగా మాట్లాడుతాను.తెలంగాణ కోసం కొట్లదింది మీరు, రాష్ట్రం మీది, మీకోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుంది.ఈ కార్యక్రమంలో.. అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ మాజీ ఎమ్మెల్యేలు చాడ వెంకటరెడ్డి,అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**జై బోలో తెలంగాణ**

బోలో తెలంగాణ అని నినదించి కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ తన ప్రసంగాన్ని మొదలు పెట్టారు. పాలకుర్తిలో జరిగిన కాంగ్రెస్ బహిరంగ సభలో ఆమె ప్రసంగించారు. పాలకుర్తి సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామికి జై కొట్టారు ప్రియాంకా గాంధీ. ఝాన్సీ రెడ్డి కుటుంబం చాలా సేవాభావం గల కుటుంమని ఆమె వెల్లడించారు. రైతుల భూములు లాక్కునే కుటుంబం బీఆర్ఎస్ కుటుంబం అంటూ ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. యువకుల త్యాగాలు, బలిదానాలతో తెలంగాణ ఏర్పడిందని.. ఈ రాష్ట్రం పురోగతి చెందాలంటే మీ ఓటు విలువైనది అంటూ ప్రియాంకా గాంధీ స్పష్టం చేశారు. త్యాగం చేసిన వాళ్లు ఒకవైపు, దోపిడి చేసిన వాళ్లు మరోవైపు.. అమరుల ఆకాంక్షలు ఏ మేరకు నెరవేరాయనేది ఆలోచించి ఓటు వేయాలన్నారు. మీరు కష్టపడి ఉద్యోగాల కోసం ప్రిపేర్ అయితే, పేపర్ లీకులు అవుతున్నాయని.. పేపర్ లీకులతో నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. ఆత్మహత్యల కారణాలను కూడా ఈ ప్రభుత్వం వక్రీకరించిందని మండిపడ్డారు.పేపర్ లీకేజీల కుంభకోణాన్ని అరికట్టడానికి జాబ్ క్యాలెండర్ను కాంగ్రెస్ పార్టీ తీసుకురాబోతుందన్నారు. మా అక్క చెల్లెళ్లకి క్షమాపణ చెప్తున్నా.. ఇంత సేపు నాకోసం అన్ని పనులు వదిలేసి వచ్చినందుకు అంటూ ప్రియాంక చమత్కరించారు. గ్రామ గ్రామాన వైన్స్, బెల్ట్ షాపులు అక్కా చెల్లెళ్ళ జీవితాలను పాడుచేస్తున్నాయన్నారు. తెలంగాణలో మహిళలపై అత్యాచారాలు బాగా జరుగుతున్నాయని.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మహిళల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. మార్పు కావాలి అంటే కాంగ్రెస్ రావాలన్నారు ప్రియాంకా గాంధీ. పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిన ప్రభుత్వం తెలంగాణ సర్కారు అని ఆమె విమర్శించారు. రైతు సంపాదించిన భూములను తెలంగాణ ప్రభుత్వం దోచుకుంటోందని ఆమె ఆరోపించారు. రైతులకి కనీస మద్దతు ధర కచ్చితంగా ఇస్తామని.. కేసీఆర్ సర్కార్ వచ్చి 10 సంవత్సరాలు గడిచినా అన్యాయమే జరుగుతోందని ప్రియాంక విమర్శించారు.మందులకి చివరి తేదీ ఎలా ఉంటాదో.. అలా బీఆర్ఎస్కు ఎక్సపైరీ తేదీ ఇప్పుడు వచ్చిందన్నారు. ప్రభుత్వాలు మీ ఆలోచనలను మరిచి వాళ్ల కుటుంబ పాలన కోసం పనిచేస్తున్నాయని మండిపడ్డారు. కేవలం ఈ ప్రభుత్వం ఫామ్ హౌస్లకే పరిమితం అంటూ విమర్శించారు. దళితులకు ప్రభుత్వం చేసింది ఏమి లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్, మిషన్ భగీరథ ప్రాజెక్టులలో చాలా లక్షల కోట్ల కుంభకోణం చేసి దోచుకున్నారని ఆమె ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీ రెండూ పార్టీలు ఒక్కటేనని.. బీఆర్ఎస్కు ఓటు వేస్తే బీజేపీకి వేసినట్లేనని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం దొరల తెలంగాణ చేసిందని.. మేము వచ్చాక దొరల తెలంగాణని ప్రజల తెలంగాణ చేస్తామన్నారు.

## కార్లు, ఇళ్లు నజరానా

బహుమతులు ఇస్తున్నారు.కొందరు అభ్యర్థులు ద్వితీయ శ్రేణి నేతలకు పొలాలు, స్థలాలు, కార్లు, పెద్ద మొత్తంలో నగదు బహుమతులు అందిస్తున్నారు. ఓ ప్రధాన రాజకీయ పార్టీలో టికెట్టు ఆశించి భంగపడిన నేతలు, అసమ్మతి నేతల మద్ధతు కోసం వారికి వివిధ రకాలుగా ప్రలోభ పెట్టారని సమాచారం. ఓ అభ్యర్థి తమ పార్టీకి చెందిన బలమైన నాయకుడి మద్ధతు కోసం తనకున్న వ్యవసాయ భూమిని రాసిచ్చారని అంటున్నారు. ఓ అభ్యర్థి తనకు మద్ధతు ఇస్తున్న ద్వితీయ శ్రేణి నేతలైన సర్పంచులు, కార్పొరేటర్లకు కొత్త కార్లను బహుమతిగా ఇచ్చేందుకు కార్ల షోరూంలో ఆర్డర్ పెట్టారని సమాచారం.పోలింగ్ ముగిశాక కొత్త కార్లు పంపిస్తామని అభ్యర్థులు హామీలిచ్చారు. దీనికోసం కార్ల కొనుగోలుకు అభ్యర్థులు 25 శాతం మొత్తాన్ని డౌన్ పేమెంటు కూడా చేశారని కార్యకర్తులు చెబుతున్నారు. బడా నేతల నుంచి గల్లీ, గ్రామ స్థాయి లీడర్ల దాకా వారి స్థాయిని బట్టి అభ్యర్థులు నజారానాలు ప్రకటిస్తున్నారు. అభ్యర్థులు ఇచ్చే నజారానాలతో కొందరు స్థానిక ప్రజాప్రతినిధులు రాత్రికి రాత్రి కండువాలు మారుస్తున్నారు. ఎవరు ఆర్థికంగా ఆదుకుంటారో వారికే తమ మద్ధతు అని ద్వితీయ శ్రేణి నేతలు ప్రకటిస్తున్నారు.కొందరు ద్వితీయ శ్రేణి నేతలు తమ చేతిలో రెండు వేల ఓట్లు ఉన్నాయని , గంపగుత్తగా 2వేల ఓట్లను వేయిస్తానని చెప్పి అభ్యర్థితో బేరసారాలు ఆడుతున్నారు. హైదరాబాద్ నగరంలో కార్పొరేటర్లకు ఓ పార్టీ అభ్యర్థి రూ.50 లక్షల చొప్పున నగదును ఎన్నికల షెడ్యూల్ ఖరారుకు ముందే పంపిణీ చేశారని సమాచారం. పార్టీలో ఎవరైనా ద్వితీయ శ్రేణి నాయకుడు అసంతృప్తిగా ఉంటే అతని బేరం కుదుర్చుకొని డబ్బు ముట్టచెప్పడం ద్వారా వారి మద్ధతు తీసుకుంటున్నారు.మొత్తంమీద తెలంగాణలో మొట్టమొదటిసారి ఈ ఎన్నికల్లో కోట్లాది రూపాయలు చేతులు మారుతున్నాయి. ఎన్నికల నిబంధనలు ఆటంకంగా మారడంతో కొందరు అభ్యర్థులు పోలింగ్ తర్వాత డబ్బు సంచులు పంపిస్తామని హామీలిస్తున్నారని సమాచారం. దీంతోపాటు పోలింగ్ కేంద్రాల వారీగా ఓట్ల కొనుగోలుకు ప్రత్యేకంగా బృందాలను నియమించి ఒక్క ఓటుకు రెండు వేల రూపాయల నుంచి 5వేల రూపాయల దాకా పంపిణీ చేసేందుకు సమాయత్తమయ్యారు.అత్యంత రహస్యంగా పోలింగ్ కేంద్రాల బాధ్యులు ఈ డబ్బు పంపిణీ చేస్తున్నారని సమాచారం. స్థిరాస్థి వ్యాపారి అయిన ఓ అభ్యర్థి ద్వితీయ శ్రేణి నేతల మద్ధతు కోసం ఒక్కొక్కరికి 600 గజాల ఇంటి స్థలాలను పంపిణీ చేసినట్లు చెబుతున్నారు. తాను ఎన్నికల్లో విజయం సాధించగానే కాంట్రాక్టు పనులు ఇప్పిస్తానని ఓ అభ్యర్థి హామీ ఇచ్చారు. హైదరాబాద్ నగరంలో కీలకమైన వార్డుల కార్పొరేటర్లకు కార్లు, నగదును నజరానాలుగా అందిస్తూ వారి ద్వారా ఓట్లు పొందాలని అభ్యర్థులు వ్యూహాలు పన్నుతున్నారు. ఎన్నికల ప్రచార పర్వంలో తమ వెంట తిరుగుతున్న ఛోటా మోటా నేతలకు రోజువారీగా ఖర్చుల కోసం 10 నుంచి 20 వేలరూపాయలు ముట్టచెబుతున్నారు. మొత్తంమీద ఈ ఎన్నికల్లో ఓట్ల కొనుగోలుకు అభ్యర్థులు ఎవరికి వారు వ్యూహాలు రూపొందించుకొని డబ్బు సంచులను రంగంలోకి దించారు. దీంతో ఇటీవల పోలీసులు జరిపిన తనిఖీల్లో హైదరాబాద్ నగరంలోనే ఎక్కువ డబ్బులు దొరికాయి.



## రేవంత్ హెలికాప్టర్ రద్దు

జయభేరి, హైదరాబాద్ :

వాతావరణం అనుకూలించకపోవడంతో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ప్రయాణిస్తున్న హెలికాప్టర్ కొద్ది దూరం వెళ్లి వెనక్కు వచ్చింది. శుక్రవారం నాడు నకిరేకల్, తుంగతుర్తి, ఆలేరు, కామారెడ్డి నియోజక వర్గాలలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఎన్నిక ప్రచారం కార్యక్రమం వుండింది. అయన వెంట టీపీసీసీ నాయకులు అద్దంకి దయాకర్, అయోధ్యరెడ్డి ఉన్నారు.

కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్

# ఎల్బీనగర్ స్థానికుడిదా.. స్థానికేతరుడిదా..

**భాగ్యనగరంలో ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రత్యేక ఆకర్షణగా నిలిచే ప్రాంతం. ఎందుకంటే ఇక్కడ అనేక జిల్లాల నుంచి వచ్చి స్థిరపడిన వారే ఎక్కువమంది ఉంటారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత రెండు దఫాలుగా దేవి రెడ్డి సుధీర్ రెడ్డికి అధికారం ఇచ్చిన ప్రజలు ఈసారి ఏమనుకుంటున్నారో తెలియజేసే జయభేరి కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్ సమగ్ర విశ్లేషణ..**





జయభేరి, హైదరాబాద్ :

దేవి రెడ్డి సుధీర్ రెడ్డి వాస్తవానికి ఎల్బీనగర్ వాస్తవ్యుడు కాదు.. కార్పొరేటర్ స్థాయి నుంచి ఎమ్మెల్యే స్థాయికి ఎదిగాడంటే ఎన్ని లాబియింగ్ లు,ఎన్ని రాజకీయ చెదరపు పావులు కలిపాడో మనం ఇట్టే తెలుసుకోవచ్చు.. నవ్వుతూ కనిపించే ఆ మనిషి వెనక ఎన్నో అఘాతమైన గోతులు కంటికి కనిపించవు.. ప్రేమతో పలకరిస్తాడు భుజం మీద చేయి వేస్తాడు కానీ మధ్యలోనే పక్కకు నెట్టేసే అరుదైన స్వభావం గల రాజకీయ వ్యక్తులలో ప్రత్యేకంగా నిలిచేది దేవి రెడ్డి సుధీర్ రెడ్డి... 2018 సార్వత్రిక ఎన్నికల్లో గెలిచిన దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముచ్చటగా మూడవసారి కూడా 2023 సార్వత్రిక ఎన్నికల్లో గెలవాలనే ప్రయత్నం చేస్తున్నాడు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందించే విషయంలో ఆచితూచి అడుగేస్తాడు.. ఎందుకంటే ఎవరు మనవారు ఎవరు పరాయి వాళ్ళు తెలుసుకునే ప్రయత్నంలో భాగంగా అతని అనుచరులు చాలా చురుగ్గా పనిచేస్తారు... అంతెందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల్లో తమ కుటుంబాలకే అందించుకున్న ఘనత కూడా దేవిరెడ్డి సుధీర్ రెడ్డికే దక్కుతుంది...

**ఇక అభివృద్ధి విషయానికొస్తే ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఫ్లైఓవర్లను మించిన అభివృద్ధి మరెక్కడ జరగలేదు ఇది వాస్తవం. అండర్ డ్రైనేజీ మంచినీటి సౌకర్యము లో ప్రెషర్ వాటర్, సమస్యలతో పాటు డివిజన్లో రోడ్లు పూర్తిగా దెబ్బతినిపోయి గుంతలమయంగా మారడం ఇవి ఎమ్మెల్యే గారికి కనిపించలే.. అభివృద్ధి అంటే ఫ్లైఓవర్లు నిర్మించడమే అభివృద్ధి అనుకుంటే అది ముమ్మాటికీ పొరపాటే అవివేకమే... అసలు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఏ ఒక్కరికి అర్థం కాని రాజకీయ చతురత గల లీడర్... కానీ జనంలోనే ఉంటాడు జనంతోనే పయనిస్తాడు అన్న పేరు మంచిగానే ఉంది... ఎల్బీనగర్లో తాను ఎమ్మెల్యేగా గెలిచాడు అంటే అది మామూలు విషయం కాదు ఎంతమంది అడ్డుపడ్డ తన గెలుపును ఆపలేరు అనే ధీమా దేవి రెడ్డి సుధీర్ రెడ్డి కి ఉంది అంటే దాని వెనక ఎవరెవరి హస్తాలు దాగి ఉన్నాయో మనం అర్థం చేసుకోవచ్చు.. ఇక మౌలిక వసతుల కల్పనలో కాస్త మెరుగ్గా ఉన్నప్పటికీ ఇంకా అనేకమైన జటిలమైన సమస్యలు అలాగే ఉన్నాయి..**

ముఖ్యంగా దేవి రెడ్డి సుధీర్ రెడ్డి రాజకీయ చట్రంలో చిక్కిన యువత భవిత ప్రశ్నార్థకంగానే మారనుంది. ఎందుకంటే ఎల్బీనగర్ నియోజకవర్గంలో దిల్సుఖ్నగర్ ప్రాంతంలో ఎంతో మంది విద్యార్థులు అనేక వృత్తి విద్య కోర్సులను నేర్చుకొనుటకు ఎంతో మంది ఇక్కడ స్థిరపడిపోయారు వారి పట్ల విద్యార్థుల భవిత పట్ల ఎమ్మెల్యేగా ఎప్పుడైనా స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు ఏమైనా చేపట్టాడా!?

**యువత వృత్తి నైపుణ్యాలను బయటికి తీయడంలో ఒక ఎమ్మెల్యేగా తన నియోజక వర్గంలో ఉన్న విద్యార్థులకు చేయూతని అందించాడా!?**

విద్య విధానంలో తెలంగాణ ప్రభుత్వం అవలంబిస్తున్న సవతి ప్రేమను ఎల్బీనగర్ నియోజకవర్గం లో కూడా కొనసాగించిన ఎమ్మెల్యే ఈసారి ఓట్లు అడగడానికి జనాల ముందుకు దేనిని అవకాశంగా తీసుకువస్తారు అని ఆలోచిస్తే కేవలం సంక్షేమ పథకాలు ఫ్లైఓవర్ అభివృద్ధి నిర్మాణాలు పార్కుల అభివృద్ధి తదితర అంశాలే ప్రజల్లోకి తీసుకు వెళుతూ ఓట్లు దండుకోవాలని చూస్తున్నాడు... ఇక తన ప్రచారానికి వస్త్రాలుగా యువతను టార్గెట్ చేస్తూ వారికి రాజకీయ జెండాలను మెడలో కప్పి ప్రచార అస్త్రాలుగా మలుచుకున్న దేవిరెడ్డి సుధీర్ రెడ్డి 2023 ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని ఉద్దేశంతో ఆయన నియోజకవర్గంలో పనిచేస్తున్న బడ పత్రికల విలేకరులకే నగదు బహుమతులు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇండ్ల పట్టాలు... మీడియాను కూడా తన గుప్పిట్లో పెట్టుకుని పెద్ద మీడియాలలో తన అవినీతి అక్రమాలను బయటికి పనీయకుండా వారి నోరు మూయించే విషయంలో ఎల్బీనగర్ దేవి రెడ్డి సుధీర్ రెడ్డి సఫలీకృతులయ్యాడు...

**తాజాగా అన్ని కులాల సంఘాలతో మాట్లాడుతూ.. కులాల పరంగా కూడా ఓట్లను చీల్చుతూ ఈసారి ఎలాగైనా గెలవాలని చూస్తున్నాడు... చిన్న పత్రికలను కనీసం వారికి మద్దతు ఇవ్వకుండా మరేం చేసుకుంటారు చేసుకోండి అనే విధంగా వారిని పక్కకు నెట్టి బడాపత్రికలకే అన్ని అవకాశాలు కల్పించిన దేవి రెడ్డి సుధీర్ రెడ్డి చిన్న పత్రికలు అంటే ఎందుకు ఆయనకు అంత అలుసు!? ఇప్పటికే సోషల్ మీడియా అనేది రాజకీయ ప్రచారంలో చురుకైన పాత్ర పోషించే నేటి తరుణంలో చిన్న పత్రికలు అంటే ఆయనకు అసలు నచ్చదు...**

**బడా పత్రికలు అంటే ఆయనకు ఎనలేని గౌరవం వారికే వేల రూపాయలను కోట్ల ఆస్తులను కట్టబెడతాడు...**

**తనకు ఎదురు తిరిగితే సమాధానం మీద దండోపాయాలను ఉపయోగించే సదరు ఎల్బీనగర్ స్థానిక ఎమ్మెల్యే ప్రస్తుతం ఎమ్మెల్యే అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఈసారి ఎల్బీనగర్ లో కాంగ్రెస్ అభ్యర్థి మధు యాష్కి గౌడ్ ధాటికి తట్టుకుంటాడా!?**

మధుయాష్కి స్థానికుడు. జాతీయ కాంగ్రెస్ పార్టీలో తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానం ఎల్బీనగర్ నియోజక వర్గంలో ప్రజలందరికీ సుపరిచితుడు..2023 సార్వత్రిక ఎలక్షన్లో ఈసారి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పై మధుయాష్కి గౌడ్ ఎలాగైనా విజయం సాధించాలని ఇప్పటికే అన్ని వర్గాల ప్రజల నుండి మద్దతును కూడగట్టుకుని వినూత్నమైన పద్ధతిలో తన ప్రచారాన్ని కొనసాగిస్తున్నాడు... ప్రస్తుత ఎమ్మెల్యే గా ఉన్న దేవి రెడ్డి సుధీర్ రెడ్డి ఈసారి గెలవడానికి అవకాశాలు తక్కువగా కనిపిస్తున్న కాదు లేదు కూడదు నేనే గెలవాలి అనే కోణంలో తనకున్న ఆయుధాలు అన్నింటిని వాడుతున్నాడు...

**దేవి రెడ్డి సుధీర్ రెడ్డి గత పదిహేళ్లుగా ఎమ్మెల్యేగా పనిచేసిన ఎల్బీనగర్ నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదు అనేది కాంగ్రెస్ వాదులు చేస్తున్న కొంత అభివృద్ధి జరిగినా దాని వెనక కాజేసుకున్న సొమ్ములు కబ్జా చేసిన భూములు ఇప్పటికే బీజేపీ నేత కాంగ్రెస్ నేతలు ఆరోపణలు గుప్పిస్తున్న తరుణంలో ఎల్బీనగర్ నియోజకవర్గంలో సెటిల్ అయినా తెలంగాణ ప్రజలు ఈసారి ఎవరికి ఓటు వేసి గెలిపిస్తారో వేచి చూడాల్సిందే... బడా పత్రికలో మోజు లో పడ్డ దేవ్ రెడ్డి సుధీర్ రెడ్డి... వారి నోరునైతే మూపించాడు కానీ వెబ్ మీడియా నోరును ఎలా ముగిస్తాడు అనేది ఆయా పత్రికల యజమానుల ఆరోపణ..**

ఇక కాంగ్రెస్ బిజెపి పార్టీలు చేస్తున్న ఆరోపణలపై ఇంత వరకు స్పష్టత తేల్చని దేవుని సుధీర్ రెడ్డి భూకబ్జాల బాగోతాన్ని ప్రజలు ఏ విధంగా అర్థం చేసుకుంటారు. అవి ఆరోపణల కింద కొట్టేస్తారా!? ఈసారి కూడా దేవిరెడ్డి సుధీర్ రెడ్డికే పట్టం కడతారా? అనేది నవంబర్ 30 వ తారీకు వరకు మనం వేచి చూడాల్సిందే...



...కడారి శ్రీనివాస్
రాజకీయ విశ్లేషకులు

## సింగరేణి మన సొంత కంపెనీ

◆ రామగుండం నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలోసిఎం కెసిఆర్

జయభేరి, రామగుండం నవంబర్ 24

కాంగ్రెస్కు చేతగాక సింగరేణిని సమైక్య చేతల చేతుల్లో పెట్టారని సీఎం కేసీఆర్ విమర్శించారు. పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గంలో జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'సింగరేణి 134 ఏళ్ల కింద పుట్టిన మన సొంత కంపెనీ. నిజాం రాజు కాలంలో పుట్టిన కంపెనీ. మన సొంత ఆస్తి. ఈ కాంగ్రెస్ దద్దమ్మ నాయకులకు చేతగాక సమైక్య నాయకుల చేతిలో పెడితే కేంద్రం దగ్గర అప్పులు తెచ్చారు. రూ.600కోట్ల మారటోరియం సింగరేణి మీద ఉండేది. ఆ అప్పులు కట్టుడు చేతగాక మా వల్లకాదని చేతులెత్తేసి కేంద్రానికి 49శాతం వాటా పుట్టించారు. మన సింగరేణి వందశాతం మనకే ఉంటుండే. అలా లేకుండా చేసిందే కాంగ్రెస్' అంటూ విమర్శించారు. 'తెలంగాణను ఆంధ్రాలో కలిపిందే కాంగ్రెస్. గోదావరి ఒరుసుకుంటు పారే మంచిర్యాల, కరీంనగర్ జిల్లాల్లో మంచినీళ్ల గోస, కరెంటు గోస. చేనేత కార్మికుల చనిపోవుడు. రైతులు ఆత్మహత్యలు చేసుకునుడు. కరెంటు ఇస్తే తెల్లందాక ఇంత. పొద్దందాక ఇంత. ఆడ పాములు కరిచి చనిపోవుడు. విపరీతమైన బాధలు పడ్డాం. సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాలు ఉండే. వాటిని ఊడగొట్టింది కాంగ్రెస్సే కదా? గవర్నమెంట్ కాంగ్రెస్సే. ఒప్పందాలపై సంతకాలు పెట్టి ఉన్న హక్కులను పోగొట్టారు. తెలంగాణ వచ్చిన తర్వాత దాన్ని పునరుద్ధరించుకున్నాం. అంతేకాకుండా 15వేల మందికి ఉద్యోగాలు ఇచ్చుకున్నాం. మీ కండ్ల ముందు జరిగిన చరిత్ర. అనేక కారణాలు ఉన్నయ్. కాంగ్రెస్ వాళ్లు ఉన్నప్పుడు ఇవ్వలేదు. మేం ఇస్తుంటే ఓరుస్త లేరు' అంటూ విమర్శించారు.



**కులం, మతం లేకుండా కలుపుకుపోతున్నాం..**

'ఎన్నో ఏండ్ల నుంచి పరిష్కారం కానీ సమస్యలు పరిష్కారం అవుతున్నాయి. అన్ని వర్గాలను, కులం మతం అనే తేడా లేకుండా కలుపుకొని ముందుకు తీసుకుని పోతుంది బీఆర్ఎస్ ప్రభుత్వం. అందుకే మీరు మంచి పద్ధతుల్లో ఆలోచన చేసి ఓటేస్తే మంచి జరుగుతది. చందర్ గురించి మీకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఉద్యమకారుడు. ఉద్యమ కాలంలో 74 రోజులు జైల్లో ఉన్నాడు. ఆయన కూడా సింగరేణి కార్మికుడి కుమారుడు. కాబట్టి సింగరేణి గురించి బాగా అవగాహనం ఉంది. ఇక బొగ్గు, నీళ్లు ఉన్నాయి. రవాణా వసతి ఉంది. ట్రైన్ కూడా ఉంది. మాకు పరిశ్రమలు లేవు అని చందర్ చెప్పారు. రామగుండం నిర్లక్ష్యానికి గురైంది సమైక్య రాష్ట్రంలో. మనం ఇప్పుడు కుదుటపడ్డాం. ఈ ప్రాంతానికి రావాల్సిన పరిశ్రమల గురించి ఆలోచించి తీసుకువస్తాం. దాని కోసం నేను కృషి చేస్తాను' అని కేసీఆర్ హామీ ఇచ్చారు.

# అందుబాటులో ఉంటూ.. అభివృద్ధి చేస్తా..

**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ నియోజకవర్గం యాదవ సంఘం ఆధ్వర్యం లో ఐడిఏ నాచారంలోని స్వాగత్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరైన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి యాదవ్, శాంతి సాయి జెన్ శేఖర్. అనంతరం శ్రీదేవి గారు మాట్లాడుతూ లక్ష్మారెడ్డిని గెలిపించుకున్నట్లయితే ఈ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలు చూస్తారని, మరి ఉప్పల్ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలనలో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉందని అన్నారు. లక్ష్మారెడ్డిని గెలిపించి అసెంబ్లీకి పంపించాలని తెలిపారు. అనంతరం శాంతి సాయి జెన్ శేఖర్ మాట్లాడుతూ.. కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల ద్వారా ఎంతోమందికి లబ్ధి చేకూరిందని, రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే తప్పకుండా ఎంతో మందికి మేలు జరుగుతుందని అన్నారు. అనంతరం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటూ పని చేస్తానని, యాదవ సంఘం సంక్షేమానికి కృషి చేస్తానని కారు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరారు. అనంతరం యాదవ సంఘం నేతలు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా సబ్బండ వర్గాల అభ్యున్నతికి కృషి చేసిందని, తమ గొల్ల కురుమలకు చేయూతనిస్తు గొర్రెల పంపిణీ చేయటం గొప్ప విషయం అని అన్నారు. ఈ సందర్భంగా నవంబర్ 30న జరగనున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లుగా యాదవ సంఘం నాయకులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ ఎర్రగొల్ల మల్లేష్ యాదవ్, సర్వ బాబు యాదవ్, అల్లాడి కృష్ణ యాదవ్, బొడ్డు బాలయ్య యాదవ్, సర్వసత్తయ్య యాదవ్, గడ్డం కృష్ణ యాదవ్ మరియు యాదవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.








## బిఎల్ఆర్ కు మా సంపూర్ణ మద్దతు

◆ ఏకగ్రీవ తీర్మానం చేసిన ఈసీఐఎల్ వీరశైవ సమాజము

**జయభేరి, కాప్రా :**

ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి సంపూర్ణ మద్దతు తెలుపుతూ డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేసిన ఈసీఐఎల్ వీరశైవ సమాజము. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వీరశైవ లింగాయత్ లింగబలిజెలను బీసీడి గా గుర్తించి ఓబీసీ కై పార్లమెంటుకు పంపిన మా శ్రేయోభిలాషి అని వీరశైవ సమాజము పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలకు రూపకల్పన చేసి, వాటిని విజయవంతంగా అమలు చేస్తూ, పేదప్రజలకు అండగా నిలిచిన కేసీఆర్ గారిని మూడవసారి ముఖ్యమంత్రిని చేస్తాం అంటూ, ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. తమకు ఏ అవసరం వచ్చినా ఆదుకునే గొప్ప మనసున్న నాయకుడు, BLR ట్రస్ట్ ద్వారా ఎన్నో కుటుంబాలకు సేవ చేసిన బండారి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి, ఉప్పల్ నియోజకవర్గం నుండి భారీ మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపిస్తాం అంటూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దేశాయి బండె గౌడ, సెక్రటరీ వి.బాలరాజు, కోశాధికారి వై. రవి, సలహాదారు వై. విశ్వనాథం, గంగా ఈశ్వరయ్య, వీరశైవ సమాజము సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఓం శ్రీ స్వామియే శరణం అయ్యప్ప. రామంతాపూర్ లోని (JASS) అయ్యప్ప సేవా సంఘం లోన గంధం నాగేశ్వరరావు మరియు వల్లపు రెడ్డి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో. ఆనంద్ గురుస్వామి 50 మంది అయ్యప్ప మాల ధరించినటువంటి శిష్య బృందముతో కలిసి ఆశీర్వాదం తీసుకున్నటువంటి టిఆర్ఎస్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి.

**జయభేరి, ఉప్పల్**



## బీఆర్ఎస్ కు మరో షాక్

◆ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసిన కో ఆప్షన్ మెంబర్ శ్రీకాంత్ రెడ్డి

**జయభేరి, శామీర్ పేట్,నవంబర్24 :**

బీర్ఎస్ పార్టీకి మరో షాక్ తగిలింది. శామీర్ పేట్ మండలం అలియాబాద్ బీఆర్ఎస్ కో ఆప్షన్ మెంబర్ శ్రీకాంత్ రెడ్డి తన పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు శుక్రవారం ప్రకటించాడు. పార్టీలో కీలకంగా పని చేసిన తనకు ప్రస్తుతం తగిన గుర్తింపు లేకపోవడం కారణంగానే పార్టీ మనుగడ చేయలేనంటున్నాడు. భవిష్యత్ ప్రణాళికను త్వరలో ప్రకటిస్తానని చెప్పారు. ఇదేమైనా పార్టీ లో కీలకంగా పని చేసిన కో ఆప్షన్ మెంబర్ శ్రీకాంత్ రెడ్డి ఎన్నికల సమయంలో పార్టీని వీడడం పెద్ద దెబ్బనని చెప్పవచ్చు.

## వీరబ్రహ్మేంద్రస్వామి 415వ జయంతి మహోత్సవం

**జయభేరి, కాప్రా :**

శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 415వ జయంతి మహోత్సవం సందర్భంగా మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని హెచ్ బీ కాలనీ ప్రధాన కూడలిలో గల స్వామీ వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఆరాధనలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. కాప్రా సర్కిల్ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నూతలపాటి మల్లికార్జున చారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరీ అంజయ్య, డివిజన్ మాజీ అధ్యక్షులు వంజరి ప్రవీణ్, ఛైర్మన్ ఆర్. లక్ష్మీనారాయణ గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్ చారి, ప్రధాన కార్యదర్శి సమన్ని మురళి చారి, కోశాధికారి శ్యాంసుందర్, సలహాదారు ఎస్. సత్యనారాయణ, వెంకటాద్రి, యు. మల్లికార్జున చారి, బాలయ్య చారి, విష్ణు చారి, పాండు చారి, జ్ఞానేశ్వర్రావు సంఘ సభ్యులు బ్రహ్మంగారి భక్తులు మరియు స్థానిక నాయకులు యాది రెడ్డి, నవీన్ గౌడ్, పూస రమేష్ తదితరులు పాల్గొన్నారు.






## మమ్మురంగా బిజెపి ప్రచారం



**జయభేరి, మేడ్చల్ :**

వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి బిజెపి పార్టీ కృషి చేస్తుందని బిజెపి మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మేడ్చల్ బిజెపి అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి కి మద్దతుగా మున్సి5అధ్యక్షుడు ఉషిగారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. మున్సిపల్ పరిధిలోని ఆర్జిత విల్లాస్, మౌంట్ కైలాస్, ఇంటిగ్రేటెడ్ విల్లాస్ లలో ఇంటింటికి తిరుగుతూ బిజెపి మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా అమరం మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ అందిస్తున్న సుస్థిర పాలనతో బిజెపి పార్టీ పట్ల ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి కి తప్పకుండా మద్దతు ఇస్తామని ప్రజలు తెలిపినట్లు మోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అమరం సరస్వతి, మున్సిపల్ అధ్యక్షుడు ఉషిగారి శ్రీనివాస్, నాయకులు కిషన్,రవీందర్ గౌడ్, అశోక్,కీర్తి ప్రియ, కవేరి శ్రీధర్, నవీన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్ఫేర్ అసోసియేషన్ బండారి హామీ

**జయభేరి, కాప్రా :**

కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బీఆర్ఎస్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర రెడ్డి, ప్రధాన కార్యదర్శి పానగట్ల చక్రపాణి గౌడ్ ఆధ్వర్యంలో భజన మందిర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేసిన కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు. సమావేశంలో కుషాయిగూడలో ఉన్నటువంటి అనేక సమస్యలను వారి దృష్టికి తీసుకరావడం తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తానని బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. BLR ట్రస్ట్ ద్వారా ఎన్నో పేద కుటుంబాలకు సేవ చేసిన బండారి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి, ఉప్పల్ నియోజకవర్గం నుండి భారీ మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపిస్తాం అంటూ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యవర్గమంతా కలిసి ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పండాల శివకుమార్ గౌడ్, చిత్తుల కిషోర్ గౌడ్ , వాసుదేవ ముదిరాజ్, పంజాల బాబు, చల్లా వెంకటేష్, బాలనర్సింహా, కూరెల్లి రఘు, వరప్రసాద్, అనిల్ గుప్తా, జి. కృష్ణ కుమార్, నర్సింగ్ రావు, చల్లా వీరేశం, బ్యాటరీ గోపాల్, దినేష్, కార్తీక్, బుడంపల్లి వెంకటేష్, సారా అనిల్ తదితరులు పాల్గొన్నారు.









## దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు

**జయభేరి, శామిర్ పేట్, నవంబర్24:**

దేవాలయాల వల్ల మానసిక ప్రశాంతత చేకూరుతుందని మంత్రి మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ జిల్లా తుంకుంట మున్సిపాలిటీ పరిధిలోని దేవరయాంజాల్ లో రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి మల్లారెడ్డి హాజరై పూజలు నిర్వహించి అనంతరం చండి హోమంలో పాల్గొన్నారు. గ్రామంలో ఆలయం నిర్మించడం సంతోషకరమని, ఆలయ అభివృద్ధికి గ్రామస్తులందరు ముందుకు రావడం అభినందనీయం అని మంత్రి అన్నారు, ఈ కార్యక్రమంలో చైర్మన్ కారంగుల రాజేశ్వరరావు, వైస్ చైర్మన్ వాణి వీరారెడ్డి, మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు నోముల శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





## పోస్టల్ బ్యాలెట్ల ఓట్ల సరళిని పరిశీలించిన

**జయభేరి, శామిర్ పేట్, నవంబర్24:**

శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమదాయంలో గ్రౌండ్ ఫ్లోర్ లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ల సరళిని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ గౌతమ్, ఎన్నికల సాధారణ అబ్జర్వర్ ఎస్.కె.జైన్,కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ సరళిని ఎలాంటి పొరపాట్లు చెయ్యొద్దని,ఓటు వేయడానికి వచ్చే ప్రతి ఓటర్ కి గుర్తింపు కార్డు ఉండాలని అన్నారు .ఫారం 13ఏ, 13బి, 13సి లను సరిచూసుకోవాలని,పోలింగ్ కేంద్రం వద్ద ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ గురించి, రాజకీయా పార్టీలకు ,ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు ముందే సమాచారం ఇచ్చామని,ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రతీ ఉద్యోగి తన విలువైన ఓటు వినియోగించాలని ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని , పోస్టల్ బ్యాలెట్ల కోసం అన్ని రకాల ఏర్పాట్లు చేసామని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఇతర జిల్లాల నియోజకవర్గం నుంచి వచ్చి మేడ్చల్ మల్కాజిగిరి లో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బంది IDOC లో ఓటు హక్కు వినియోగించుకోవాలని, తెలియజేశారు,పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవడానికి వీలుగా ఆయా నియోజకవర్గాలకు చెందిన ఫెలిటిటేషన్ కేంద్రాలు ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగిందని, సిబ్బంది విధి గా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ బ్యాలెట్ల నోడల్ అధికారి వంశి మోహన్ ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## భారీ మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపిస్తాం

**జయభేరి, ఉప్పల్ :**

రామంతపూర్ జహంగీర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముస్లీం సోదరుల సమావేశంలో ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి సంపూర్ణ మద్దతు తెలుపుతూ.. ఏకగ్రీవ తీర్మానం చేసిన రామంతపూర్ మసీదుల ముస్లీం సోదరులు. తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తానని బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. BLR ట్రస్ట్ ద్వారా ఎన్నో పేద కుటుంబాలకు సేవ చేసిన బండారి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి, ఉప్పల్ నియోజకవర్గం నుండి భారీ మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపిస్తాం అంటూ రామంతాపూర్ ముస్లీం సోదరులు అందరూ కలిసి ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కుతుబ్షాహీ, ఉస్మాన్ బిన్ అఫన్, రెహమానియ, మసీదుల కమిటీ సభ్యులు ఇక్రమ్ ఉద్దీన్, అశ్వక్ సహాబ్, గౌస్ సహాబ్ సర్వార్, ఫారుఖ్ భాయ్, జహంగీర్ ఖాన్, యూసఫ్ భాయ్, మస్తాన్, మజర్, హలీమా, నాగలక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



jayabheridaily.com
ప్రభాత జయభేరి



## కాంగ్రెస్ ను గెలిపించండి

**జయభేరి, శామీర్ పేట్, నవంబర్24:**

కాంగ్రెస్ తోనే నిరుపేదలకు న్యాయం చేకూరుతుందని మేడ్చల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి అన్నారు. మేడ్చల్ నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు నర్సింగ రావు, మస్కురి బాబు, జనసేన పార్టీ నాయకులు షేక్ ఇబ్రహీం, జహీర్ అబ్బాస్, సైమన్, నర్సింహ, బాబా, శ్రీనివాస్ లతో పాటు మరికొంత నేతలు మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుపేదలకు సంక్షేమ ఫలాలు అందాయని గుర్తు చేశారు. దోపిడీ దారుల పెత్తనం పోవాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని వారు స్పష్టంచేశారు.



## బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

**జయభేరి, శామీర్ పేట్, నవంబర్24:**

మేడ్చల్ జిల్లా శామిర్ పేట్ మండల కేంద్రం లో మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లారెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ కార్యకర్తలు ఇంటిటి ప్రచారం నిర్వహించారు. వాడవాడలా తిరుగుతూ గత 10 ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వల్లే పేదలకు న్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా కార్యకర్తలు ఓటర్లకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ ప్రభుత్వానికి మరోసారి పట్టం కట్టాలని వారు విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, దాసరి బాబు, నవీన్,పవన్,వంగ వెంకట్ రెడ్డి, సోనీ, డేవిడ్,బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## మల్లారెడ్డి నాన్ లోకల్ నేను లోకల్

**జయభేరి, మేడ్చల్ :**

మేడ్చల్ నియోజకవర్గం దమ్మాయిగూడ మున్సిపాలిటి అధ్యక్షులు మల్లారెడ్డి ఆధ్వర్యంలో బండ్లగూడ, రాజీవ్ గృహకల్ప లో ప్రచార కార్యక్రమం,బైక్ ర్యాలీ లో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా మేడ్చల్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ధర్మానికి ఓటు వేయాలనుకుంటే బిజెపి కమలం గుర్తుకు ఓటెయ్యాలని బిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు ఇద్దరు అవినీతిపరులని అవినీతిలో పోటీపడుతున్నారు. కానీ అభివృద్ధిలో తోటి పడాలని ఎదవ చేశారు. మల్లారెడ్డి నాన్ లోకల్ నేను లోకల్ కాంగ్రెస్ అభ్యర్థి వజ్రష్ యాదవ్ ఎన్నికలు అప్పుడే మాత్రమే వచ్చే వ్యక్తి ప్రతినిత్యం ప్రజల కోసమే పాటుపడే వ్యక్తిని డంపింగ్ యార్డ్ సమస్య పూర్తి బాధ్యత నాదే రాజీవ్ గృహకల్ప లో 30 రోజుల్లో సొంత నిధులతో స్మశాన వాటిక నిర్మిస్తా ఇలాంటి సేవలు ఇంకెన్నో చేసుకునే భాగ్యం కల్పించాలని ప్రతి ఒక్కరూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలవాలని ఓటర్లను అభ్యర్థించారు.



## ప్రతి ఒక్కరికి విద్యా వైద్యం అందించడమే మా కర్తవ్యం

**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో బండి గార్డెన్స్ రోడ్, మల్లికార్జున కాలనీ లో ఏర్పటు చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమానికీ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, రాష్ట్ర సీనియర్ నాయకులు నక్కా ప్రభాకర్ గౌడ్ తో కలిసి పాల్గొన్న మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యని ప్రతి పేదవాడికి అందివ్వాల్సిన ప్రభుత్వం మేడ్చల్లో విద్యని నిర్లక్ష్యం చేసింది. మల్లారెడ్డి పెట్టిన విద్యాసంస్థలలో పెదవారికి ఉచితంగా విద్య అందిచె ధైర్యం మల్లారెడ్డికి ఉంధా?? స్వార్థం కోసం విద్యాసంస్థలు పెట్టిన మల్లారెడ్డికి ప్రజాసేవ గురించి మాట్లాడే అర్హత లేదు. కనీస వసతులకి నోచుకొని మేడ్చల్ ప్రభుత్వ ఆసుపత్రి. మేడ్చల్ ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ల నియామకాలు లెవు. ఆరోగ్యశ్రీ తెచ్చి నీరుపేదలని ఆదుకుంది కాంగ్రెస్ పార్టీ . ఈ కార్యక్రమములో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్, NSUI, మహిళా కాంగ్రెస్, SC సెల్, BC సెల్, మైనారిటీ సెల్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## బోడుప్పల్ బీఆర్ఎస్కు బిగ్ షాక్..

- రాజీనామా చేసిన కార్పొరేటర్ పులకండ్ల హేమలత జంగారెడ్డి

**జయభేరి, మేడిపల్లి :**

మేడ్చల్ జిల్లా బోడుప్పల్లో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది.నాయకుల మధ్య అంతర్యుద్ధం రాజీనామాల వరకు చేరింది. బీఆర్ఎస్ కు చెందిన కార్పొరేటర్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, బోడుప్పల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో కార్పొరేటర్ రాసాల వెంకటేష్ యాదవ్, గుర్రాల వెంకటేష్ యాదవ్, దానగళ్ల యాదగిరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

### మీ బిడ్డగా ఈ గడ్డ నా పుట్టిన మాదిగ బిడ్డగా మందుల సామేలుగా

# మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి

**జయభేరి, తుంగతుర్తి :**

నేడు తిరుమలగిరిలో జరిగిన కాంగ్రెస్ సభలో కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామిల్ మాట్లాడుతూ తుంగతుర్తి గడ్డ పోరాటాలు అడ్డ కన్నతల్లి కానీ నేడు అది దొంగల గన్న గడ్డగా మారింది ఈ కేసీఆర్ ప్రభుత్వంలో. తుంగతుర్తి గడ్డలు దొంగలు చేరారు వారిపై ఇక యుద్ధం మొదలైనది అని సవాల్ విసిరారు ఎప్పుడైతే టిఆర్ఎస్ పార్టీ టిఆర్ఎస్ గా మారిందో అప్పుడే బొందల గడ్డ పార్టీగా అయినది అని ఎద్దేవా చేశారు ఈ కేసీఆర్ ప్రభుత్వంలో ఉద్యమకారులను అణిచివేసి ప్రజా వ్యతిరేక పాలన చేస్తూ జాబ్ నోటిఫికేషన్ అక్రమాలకు పాల్పడుతూ యువత జీవితాలు ఆత్మహత్యలు చేసుకునేలా పరిపాలిస్తుందన్నారు. నేను పుట్టింది నాగారం నా సొంత ఊరు ధర్మారం గాదరి కిషోర్ నీది ఎక్కడ చెప్పమని ఈ తుంగతుర్తి గడ్డకు నీకు ఎటువంటి సంబంధం లేదని సవాల్ విసిరారు. నాకు ఐదు ఎకరాల సొంత పొలం 25 ఎకరాల కౌలు పొలం తీసుకొని పంట పండిస్తున్నాను కానీ ఈ గదారి కిషోర్ ఇసుక పంట పండిస్తున్నాడు మరి మీకు పంట పండిచ్చేవాడు కావాలో ఇసుక పండించేవాడు కావాలో అని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇస్తే కెసిఆర్ ప్రభుత్వం స్మశాన వాటికలు గట్టి వాళ్ల బొందల గడ్డలు కట్టించారు అని అన్నారు. 2001 నుండి ఇప్పటివరకు తాను ఉద్యమంలో పాల్గొంటూ ఉద్యమన్ని తుంగతుర్తి గడ్డమీద ఉర్రూతలూగించానని చెప్పారు. అని కెసిఆర్ కుటుంబం తెలంగాణని దోచుకున్నారు అని ఎద్దేవా చేశాడు. ఈ చిల్లర దొంగ ఎమ్మెల్యే ప్రజలు



ఎదురు ప్రశ్నిస్తే వాళ్లని తన అనుచర గళంతో దాడులు జరిపించాడు అలాగే మరి కొంతమందిని చంపించాడు అని మాట్లాడారు. తుంగతుర్తి ప్రజలు కాంగ్రెస్ రావాలని కోరుకుంటున్నారు నువ్వెంత నీ రాజకీయం ఎంత అని గాదరిని విమర్శించాడు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 సీట్లకు 12 సీట్లు కాంగ్రెస్ హస్తగతం చేసుకుకొని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని జోస్యం చెప్పాడు. కాంగ్రెస్ పార్టీ కష్టజీవుల ,రైతుల, పేద ప్రజల సబ్బండ కులాల పార్టీ అని సంక్షేమ ఫలాలు అందరికీ అందేలా సుభిక్ష, మరో శ్రీరామ రాజ్యం చేస్తుందన్నారు. కెసిఆర్ నీళ్లు నియామకాలు నిధులు అని చెప్పి బెల్ట్ షాపులు, బడా బాబులకు కాంట్రాక్టులు అప్పజెప్పారు అంటూ ఎద్దేవా చేశారు. ఈ నవంబర్ 30 వ తారీఖున తుంగతుర్తి ప్రజలందరూ కుల మత భేదం అంటూ లేకుండా అందరూ చేతి గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించగలరని అలాగే తుంగతుర్తిని సస్యశ్యామలంగా ఎటువంటి అక్రమాలకు పాల్పడకుండా రవ్వంత ఇసుక కూడా తరలించాలని ఆయన హామీ ఇచ్చారు. నాకు టికెట్ కు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి గారికి కోమటి రెడ్డి బ్రదర్స్ దామోదర్ రెడ్డి గారికి అలాగే కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు తెలిపారు.

## ఎన్నికలలో వీరేశం గెలవడం ఖాయం

**జయభేరి, నకరేకల్ :**

అవాకులు, చివాకులు పేలుతున్న లింగయ్య ని చిత్తుగా ఓడించి బట్టలు ఊడదీసి పంపించండి. నకరేకల్ పట్టణంలో నిర్వహించిన కాంగ్రెస్ ప్రజా భరోసా సభ లో పాల్గొని ప్రసంగించిన TPCC రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పటేల్ రమేష్ రెడ్డి. నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం ని చూస్తుంటే ఒక ఫైర్ కనిపిస్తున్నది. ఒక చిన్న సామాన్య కుటుంబం నుంచి వచ్చిన వీరేశం రాష్ట్రం లోనే ఒక సంచలన నాయకునిగా ఎదిగాడు. నకరేకల్ నియోజకవర్గంలో ప్రజా స్పందనను చూస్తుంటే, 30 వ తారీఖున జరుగునున్న ఎన్నికలలో వీరేశం గెలవడం ఖాయం. ఒక సామాన్య కార్యకర్త చిరుమర్తి లింగయ్యను అంచ





లంచలుగా శాసనసభ్యునిగా చేసిన పెద్దలు వెంకటరెడ్డి, రాజగోపాల్ రెడ్డి దూషించడం ఆయన దుర్మార్గానికి నిదర్శనం. అహంకారం తో కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, వేముల వీరేశం గార్లపై అవాకులు, చివాకులు పేలుతున్న లింగయ్య ని చిత్తుగా ఓడించి బట్టలు ఊడదీసి పంపించండి. కొన్ని రోజులలోనే కాంగ్రెస్ ప్రభుత్వం రానున్నది.. పది సంవత్సరాల నుండి నిర్లక్ష్యం చేయబడ్డ ప్రజానీకానికి సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది.

## డిసెంబర్ నెలలో బ్యాంకు హాలీడేస్

**జయభేరి, ముంబై, నవంబర్ 24 :**

డిసెంబర్ నెలలో దేశవ్యాప్తంగా బ్యాంకులకు 18 రోజులు సెలవులు వచ్చాయి. క్రిస్మస్తో పాటు కొన్ని స్థానిక పండుగలు, సందర్భాల కారణంగా బ్యాంకులు మూతబడతాయి. ఈ హాలిడేస్ లిస్టో.. రెండో శనివారం,నాలుగో శనివారం, ఆదివారాలు కూడా కలిసి ఉన్నాయి. వీటితో పాటు డిసెంబరు 4 నుంచి 11 వరకు దేశవ్యాప్తంగా బ్యాంకులు సమ్మెకు దిగుతున్నాయి. కాబట్టి, వచ్చే నెలలో మీకు బ్యాంక్లో మీకు ఏ పని ఉన్నా, ముందు బ్యాంక్ హాలిడేస్ లిస్ట్ను చూసుకోండి. డిసెంబర్ నెలలో బ్యాంక్ సెలవులు 1వ తేదీన అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవంతో ప్రారంభమై, 31వ తేదీన ఆదివారంతో ముగుస్తాయి. స్థానిక పండుగలు, సందర్భాల కారణంగా బ్యాంకు సెలవులు ఒక రాష్ట్రానికి, మరొక రాష్ట్రానికి మారుతుంటాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ కస్టమర్ల కోసం, ప్రతి నెలకు సంబంధించిన బ్యాంక్ సెలవుల జాబితాను ముందుగానే విడుదల చేస్తుంది. డిసెంబర్ 1 రాష్ట్ర అవతరణ దినోత్సవం కారణంగా అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్లో బ్యాంకులు పని చేయవు. డిసెంబర్ 3 ఆదివారం, దేశవ్యాప్తంగా బ్యాంకులకు సెలవు. డిసెంబర్ 4 సెయింట్ ఫ్రాన్సిస్ జేవియర్ ఫెస్టివల్ కారణంగా గోవాలో బ్యాంకులు పని చేయవు. డిసెంబర్ 9 రెండో శనివారం సెలవు. డిసెంబర్ 10 ఆదివారం సెలవు. డిసెంబర్ 12 పటోగన్ నెంగ్మింజా సంగ్మా కారణంగా మేఘాలయలో బ్యాంకులను మూసివేస్తారు. డిసెంబర్ 13, 14 లోసంగ్/నామ్సంగ్ కారణంగా సిక్కింలో బ్యాంకులకు హాలిడే. డిసెంబర్ 17 ఆదివారం సెలవు. డిసెంబర్ 18 యు సోసో థామ్ వర్ధంతి సందర్భంగా మేఘాలయలో బ్యాంకులు మూతబడతాయి. డిసెంబర్ 19 విమోచన దినోత్సవం కారణంగా గోవాలో బ్యాంకులకు హాలిడే. డిసెంబర్ 23 నాలుగో శనివారం సెలవు. డిసెంబర్ 24 ఆదివారం సెలవు. డిసెంబర్ 25 క్రిస్మస్ సందర్భంగా సెలవు. డిసెంబర్ 26 క్రిస్మస్ వేడుకల కారణంగా మిజోరం, నాగాలాండ్, మేఘాలయలో బ్యాంకులకు హాలిడే. డిసెంబర్ 30 యు కియాంగ్ నంగ్బా దృష్ట్యా మేఘాలయలో బ్యాంకులు మూతబడతాయి. డిసెంబర్ 31 ఆదివారం సెలవు. డిసెంబర్ 4వ తేదీ నుంచి 11వ తేదీ వరకు ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంక్ సిబ్బంది సమ్మెకు దిగుతున్నారు.



## ఇల్లు కట్టించే బాధ్యత మాది

### - మేడ్చల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్

**జయభేరి, మేడ్చల్ :**

పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో నారపల్లి , పోచారం , అన్నోజిగూడ మరియు యమ్నంపేట గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్కి రాష్ట్ర సీనియర్ నాయకులు నక్కా ప్రభాకర్ గౌడ్ కలిసి మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గోన్నారు. వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. మైనారిటీలకీ 4% రిజర్వేషన్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ , మీరు ఇస్తానన్నా 12%రిజర్వేషన్ ఎక్కడా?? మైనారిటీ సోదరులు సాదరీమణులకి ఎం చేసావో చెప్పి ఓట్లు అడుగు మల్లారెడ్డి! రేషన్ దుకాణాలు పెట్టి అందరికి రేషన్ కార్డులు అందజేస్తాం. ఆటో కార్మికులకి ఎడాదికి 12000/ ఇచ్చి వారికి అండగా ఉంటాం. 10వ తరగతి పాస్ ఐన ప్రతి ఆడకూతురికి ఎలక్ట్రిక్ స్కూటీ ఇప్పిస్తాం.ప్రభుత్వ ఆసుపత్రి పెట్టి నీరుపేదలకి వైద్యం అందిస్తాం. కెజి నుంచీ పీజీ వారకు ఉచిత విద్య అందిస్తాం. కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేది లేదని అన్నారు.ఈ కార్యక్రమములో పోచారం మున్సిపాలిటీ నారపల్లి గ్రామ అధ్యక్షులు , ఉపాధ్యక్షులు ప్రజాప్రతినిధులు , యువజన కాంగ్రెస్ , ఎన్ఎస్యూఐ, , మహిళా కాంగ్రెస్ , వివిధ సెల్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బహుజన జాతి కోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధం

- డబ్బులు పంచేవాడు.. ప్రజలకు ఏమి మంచి చేస్తాడు
- గృహలక్ష్మి పేరుతో మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారు
- బిఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్

**జయభేరి, సూర్యాపేట :**

బహుజన జాతి మేల్కొల్పడం కోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధంగా ఉంటానని బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం సూర్యాపేట పట్టణం లోని 7వ, 8వ, 9వ వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయం చూసి గృహలక్ష్మి పథకంతో పేద ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. తొమ్మిది సంవత్సరాలలో లేని గృహలక్ష్మి ఎన్నికలకు మూడు నెలల ముందు ఏ విధంగా ఇస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. డబ్బులు పంచేవాడు ప్రజలకు ఏ విధంగా న్యాయం చేస్తాడని అన్నారు. ఎన్నికల అప్పుడు డబ్బులు పంచి అధికారం రాగానే దోచుకోవడం మొదలు పెడుతున్నారని పేర్కొన్నారు. డబ్బులు తీసుకుని ఓట్లు వేస్తే మన భావితరాల భవిష్యత్తును మనం అమ్ముకున్నట్లు అవుతుందని అన్నారు. భవిష్యత్ తరాల కోసం ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి పార్టీ పట్టణ అధ్యక్షులు గండూరి కృపాకర్, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి నాతాల రామిరెడ్డి, కౌన్సిలర్లు నీలాబాయి లింగ నాయక్, అన్నెపర్తి రాజేష్, మాజీ కౌన్సిలర్ కుంభం రజిత నాగరాజు, మీరా పర్వీన్ అక్బర్, కడారి హరిబాబు, ఏశబోయిన మల్లేష్, దైద ఈశ్వర్, పోకల భరత్, దైద మల్లేశ్వరి, బొల్లం సైదులు, పాంపాటి సతీష్, మాధవి, మీదాపురం నాగమణి, శంకర్, భవాని, సాయి రేఖ, మమత, భరత్, రేణుక, రింగ్ హర్షవర్ధన్ సత్తి ఆర్ట్స్ తదితరులు పాల్గొన్నారు.



# అవుట్సోర్సింగ్ ఉద్యోగాల పేరుతో డబ్బులు తీసుకుంది వాస్తవం కాదా!?

- ఉద్యోగాలు ఇప్పిస్తానని నిరుద్యోగుల నుంచి 5 లక్షల రూపాయలు వసూలు చేసిన జగదీశ్వర్ రెడ్డి దేనని జానయ్య యాదవ్ అన్నారు.
- ప్రజలకు నివాస ఉండేందుకు ఇల్లు ఇవ్వలే కానీ చనిపోయినంక ఉండేందుకు సుందరంగా స్మశానవాటిక ను కట్టారు.
- నిరుద్యోగులు ఉద్యోగాలు లేక చనిపోతే ప్రేమ ఫెయిల్ అయి చనిపోతున్నారని నిందలు మోపుతున్నారు.
- గజమాలతో సత్కరించిన కార్యకర్తలు, అభిమానులు
- బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్

**జయభేరి, సూర్యాపేట :**

ఉద్యోగాల పేరుతో మంత్రి జగదీశ్ రెడ్డి తన మామ ద్వారా ఒక్కొక్కరి నుంచి ఐదు లక్షల రూపాయలు వసూలు చేసిన మాట వాస్తవ కాదా..? అని అన్నారు. వాస్తవం కాకపోతే వానిచ్చే సెంటర్లో నిరూపించుకోవడానికి రావాలని డిమాండ్ చేశారు. శుక్రవారం సూర్యాపేట పట్టణంలోని 23వ 24వ 25వ 38వ వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పలువురు మహిళలను శాలువాతో సన్మానించి, వారి నుంచి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగాలు లేక నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే ప్రేమ ఫెయిల్ అయి ఆత్మహత్య చేసుకుంటున్నారని నిందలు వేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. కూరగాయల మార్కెట్, సద్దల చెరువు కట్ట నిర్మాణంతో 100 కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడ్డాడని అన్నారు. పట్టణంలో ఎంతో మంది పేద ప్రజలు ఉండడానికి ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతుంటే చనిపోయిన తర్వాత ఖననం చేసే స్మశాన వాటికకు వృధాగా డబ్బులు ఖర్చు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గండూరి పావని కృపాకర్, అన్నేపర్తి రాజేష్, బిఎస్పి పార్టీ నాయకులు చాంద్ పాషా, మీరా అక్బర్, కుంభం నాగరాజు, పిడమర్తి ఉపేందర్, పిట్టల రమేష్, వట్యాల శేఖర్, తలకూరి ముఖేష్, అంజద్ పాషా, గంట మధు, సోమయ్య, చింతపల్లి మహేశ్వరి, మల్లిక, వరుణ్, బొజ్జ పర్షి, శైలజ, సతీష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



# మరో కొత్త వైరస్ కలకలం

ప్రపంచ దేశాలను వణికించేందుకు మరో కొత్త వైరస్ రాబోతోంది. కరోనా మహమ్మారి పురుడుపోసుకున్న చైనా దేశంలోనే ఇది గుర్తించబడడంతో సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. అంతుచిక్కని నిమోనియా వ్యాధితో స్కూలు విద్యార్థులు పదుల సంఖ్యలో ఆస్పత్రిపాలవుతుండడంతో దీని తీవ్రతపై వైద్యులు అంచనా వేయలేకపోతున్నారు. ఈ వ్యాధి కారణంగా ఇప్పటికే బీజింగ్, లియోనింగ్ సిటీల్లోని ఆస్పత్రులు బాధితల విద్యార్థుల తల్లిదండ్రుల ఆర్తనాదాలతో భయానకంగా దర్శనమిస్తున్నాయి. అక్కడి తాజా పరిస్థితులు కరోనా మిగిల్చిన చేతు జ్ఞాపకాలను, భయాలను పునరావృతం చేసేలా ఉన్నాయని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. ఈ మిస్టరీ నిమోనియా అది వేగంగా వ్యాపిస్తుండటంతో స్కూళ్ల మూసివేత తప్పదని ఇప్పటికే స్థానిక మీడియా కథనాలు ప్రచురించాయి. 2019లో ప్రపంచం మొత్తాన్ని కరోనా గడగడలాడించింది. ప్రపంచమంతా ఇళ్లకే పరిమితమైపోవడంతో.. జనజీవనం పూర్తిగా నిలిచిపోయింది. అంతకముందు భారతదేశంలోని కేరళలో నిపా వైరస్ వణికించిన ఘటనను కూడా చూశాం. తాజాగా మరో రాష్ట్రంలో కొత్త రకం వైరస్ విజృంభిస్తోంది. అది కూడా కేరళ రాష్ట్రాన్ని ఆనుకుని ఉన్న తమిళనాడు. కోవిడ్ పేరు చెబితే చాలు.. అప్పటి పరిస్థితులు కళ్ల ముందు కనబడుతుంటాయి. ఎక్కడ చూసినా లాక్డౌన్, బయటకు వెళ్లాలంటే ఆంక్షలు.. మాస్క్ లేకుండా బయటకు వెళ్లలేని పరిస్థితి. కుటుంబ సభ్యులతో కూడా సాధారణంగా పక్కనే ఉండలేని పరిస్థితి. ఇక ఆస్పత్రుల్లో భయానక దృశ్యాలు, ఆక్సిజన్ అందక వేలాది మంది మృత్యువాత.. కరోనా మృతులతో మార్చురీలు కూడా సరిపోక గదుల్లో గుట్టలు గుట్టలుగా మృతదేహాలు. స్మశానాలన్నీ హౌస్ఫుల్ బోర్డులు పెట్టినంత దృశ్యాలు. అలాంటి వాతావరణం నుంచి బయటపడడానికి కొన్ని నెలల సమయం పట్టింది. అంతా సర్దుకుంది అనుకుంటుండగా ఇప్పుడు దేశంలో అలాంటి వైరస్ మళ్లీ భయపెడుతోంది.తమిళనాడులో బయటపడ్డ కొత్త వైరస్ ఆందోళనను పెంచుతోంది. ఆ వైరస్ను ప్రస్తుతం 'ఫ్లూ వైరస్'గా పిలుస్తున్నారు. వేగంగా విజృంభిస్తున్న వైరస్ ప్రభావంతో జనం ఆస్పత్రులకు పరుగులు తీస్తున్నారు. దీంతో అప్రమత్తమైన తమిళనాడు సర్కార్.. మాస్క్ లేకుండా ఎవరు బయటికి రావద్దని ఆదేశాలు జారీ చేసింది. కోయింబత్తూర్ జిల్లాలో ఈ తరహా కేసులు ఎక్కువగా ఉండడంతో.. ఆ జిల్లావ్యాప్తంగా అలెర్ట్ జారీ చేసిన కలెక్టర్.. పక్క జిల్లాల కలెక్టర్లను కూడా అప్రమత్తం చేశారు. ప్రభుత్వాస్పత్రులతో పాటు ప్రయివేటు ఆస్పత్రుల్లో కూడా ఈ ఫ్లూ వైరస్ కేసులు నమోదవుతున్నాయి.ముందుగా జ్వరం వస్తోంది. ఆ తర్వాత ఒళ్లునొప్పులు.. ఈ రెండు లక్షణాలు మలేరియా, టైఫాయిడ్ లక్షణాలే అనుకుని వైద్యులు కూడా అదే తరహా చికిత్స చేయడం మొదలుపెట్టారు. ఆ తర్వాత కొత్త లక్షణాలు బయటపడటంతో వైద్యులు సైతం ఆందోళన పడ్డారు. ముక్కులో నుంచి నీరు కారడం, తలనొప్పి రావడం ఈ 'ఫ్లూ వైరస్' లక్షణాలుగా ఉన్నాయి.చిన్నపిల్లలు, వృద్ధులలో ఈ వైరస్ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. నమోదవుతున్న కేసుల్లో ఎక్కువ చిన్నారులు, యాభై ఏళ్ళ పైబడ్డ వారే ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి.రెండు రోజుల నుంచి కోయింబత్తూర్ జిల్లాలో ఎక్కువగా ఫ్లూ వైరస్ కేసులు నమోదవుతున్నాయి. తమిళనాడు - కేరళ సరిహద్దు జిల్లాలో అధికారులు అప్రమత్తమయ్యారు. జిల్లాలో ఎవరు మాస్క్ లేకుండా తిరగరాదని ఆదేశాలు జారీ చేశారు. కోయంబత్తూర్లో నెలకొన్న పరిస్థితులపై తమిళనాడు ప్రభుత్వం అలెర్ట్ జారీ చేసింది. ప్రత్యేక మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి జ్వరం లక్షణాలతో ఉన్నవారిని గుర్తించి వైరస్కి సంబంధించిన పరీక్షలు నిర్వహిస్తున్నారు. కేరళలో ముందుగా ఈ వైరస్ బయట పడి ఉంటుందని అనుమానిస్తున్నారు అధికారులు. దీంతో కేరళ నుంచి వచ్చేవారిపై ఆంక్షలు అమలు చేస్తున్నారు. చాలా చోట్ల సరిహద్దు మార్గాలను మూసివేసి తనిఖీలు చేపడుతున్నారు. ఇంకా తమిళనాడులో ఎక్కడైనా ఇలాంటి కేసులు నమోదయ్యాయా అనే అనుమానంతో వివరాలు సేకరిస్తున్నారు.యితే, చైనాలో ఏం జరిగినా అది తీవ్ర రూపం దాల్చే వరకూ బాహ్య ప్రపంచానికి తెలియకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకునే చైనా.. ఈ వ్యాధి వ్యాప్తి విషయంలోనూ ఆలానే ప్రవర్తించింది. అయితే, ప్రపంచదేశాల్లో మనుషులు, జంతువుల్లో వ్యాపించే వ్యాధులను ట్రాక్ చేసే సర్వైవలెన్స్ ప్లాట్ఫామ్ ప్రోమెడ్ చైనాలో ఈ తాజా నిమోనియా వ్యాప్తి గురించి బయటపెట్టింది. ఈ శ్వాసకోశ వ్యాధి చైనాలో ఎప్పుడు మొదలైందో స్పష్టంగా తెలియదని, అలాగే పెద్దలు ఈ వ్యాధికి గురయ్యారా లేదా అన్న విషయాన్ని కూడా వెల్లడించలేదు. మానవాళిని ఉక్కిరిబిక్కిరి చేసిన కరోనా వ్యాప్తి గురించి కూడా ఈ సంస్థనే 2019లో మొదట హెచ్చరించింది. దీని తీవ్రత, వ్యాప్తికి సంబందించి వార్తలు బయటకు రావడంతో ఇది మరో మహమ్మారికి మారుతుందేమో అని ప్రపంచదేశాలు కలవరపడుతున్నాయి

# మన ఓటు వజ్రాయుధం..

- ఆ ఓటుతోటే మన బహుజనుల బతుకులు మారాలి
- మొదటిసారి ఓటు హక్కు వచ్చిన పౌరులు బిఎస్పీలో చేరిక
- ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది
- బీఎస్పీ నాయకులు వట్టె గణేష్ యాదవ్

**జయభేరి, సూర్యాపేట :**

ప్రతి పౌరులు వేసే ఓటు హక్క వజ్రాయుధం లాంటిదని సూర్యాపేట బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ కుమారుడువట్టే గణేష్ ఆధ్వర్యంలో సూర్యాపేట మండలం రాజు నాయక్ తండ నుంచి సుమారు 50 మంది నూతన ఓటర్లు బీఎస్పీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వట్ట గణేష్ యాదవ్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో బీఎస్పీ పార్టీకి ఆదరణ వస్తుందని, రేపు గెలవబోయేది బిఎస్పి పార్టీ మాత్రమేనని, యువత ప్రజలకు సేవ చేసే నాయకుడు కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. యువత పార్టీ కి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజు నాయక్ తండ వాసులు, బీఎస్పీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఇంకా ఎన్నాళ్లు ఈ దొరల పెత్తనం ? మనకు పాలించే హక్కు మాకు లేదా ?

- కుమ్మక్కవుతున్న ముగ్గురు దొరలు
- బహుజనులంతా ఆలోచించాలి
- స్థానికేతరులను ఓటు రూపంలో తరిమికొట్టాలి
- జానన్నకు మద్దతు తెలుపుతున్న బహుజన వర్గాలు
- రోజురోజుకు బీఎస్పీకి పెరుగుతున్న ఆదరణ
- బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్

**జయభేరి, సూర్యాపేట :**

బానిస బతుకుల విముక్తి కోసమే ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నానని బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని 17వ (చింతల చెరువు, అంబేద్కర్ నగర్) 21 వ వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంకెన్నాళ్లు బానిస బతుకులు బతకాలి, ఈ దొరల పాలనకు స్వస్తిపలకాలని అందుకు బహుజన సమాజ్ పార్టీ ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. గత పది సంవత్సరాలుగా సంక్షేమ పథకాలతో కోట్ల రూపాయలు కొల్లగొట్టి ఎన్నికల సమయంలో డబ్బులు, మద్యం పంపిణీ చేస్తున్న మంత్రి జగదీష్ రెడ్డికి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. పేద ప్రజలు కష్టం చేసి పన్ను రూపంలో చెల్లిస్తే ఆ సొమ్మును కాజేసి జగదీశ్ రెడ్డి కోట్లకు పడిగలేత్తాడని అన్నారు.

ఎన్నికల అనగానే బహుజన కులాల ఓట్లను నోటుకు, మద్యాని కి అమ్ముకునే స్థితికి తీసుకొచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రచార కార్యక్రమంలో కౌన్సిలర్ అన్నేపర్తి రాజేష్, బి ఎస్ పి పార్టీ నాయకులు బాణాల విజయ్ కుమార్, అల్వాల ప్రవీణ్, బర్పటి చిరంజీవి, దండు నరసింహ గౌడ్, కంచర్ల మహేష్, బోడపట్ల శ్రీశైలం, దంతాల చంద్రశేఖర్, పాలకూరి కృష్ణ, కోల శ్రీను, పాలకూరి వెంకన్న, పొదిల్ల రాజు, వెంకన్న, రాజు, శ్రీను, వాడపల్లి, సతీష్, ఎస్ కె లతీఫ్, అంజయ్య, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మనోహర్ రెడ్డి సోదరుడి ఇంటిపై ఐటీ దాడులు

**జయభేరి, వికారాబాద్, నవంబర్ 24**

అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ వికారాబాద్ జిల్లా తాండూరులో ఐటీ దాడులు కలకలం సృష్టించాయి. యలాల మండలం జుక్కేపల్లి సమీపంలోని ఆర్బీఎల్ ఫ్యాక్టరీలో సోదాలు నిర్వహిస్తున్నారు. అది కాంగ్రెస్ట్ పార్టీ అభ్యర్థి మనోహర్ రెడ్డి సోదరుడు శ్రీనివాస్ రెడ్డికి చెందినది కావడం విశేషం. ఫ్యాక్టరీతోపాటు ఆయన నివాసంలోనూ తనిఖీలు చేస్తున్నారు.ఇటీవల చెన్నూరు కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వివేక్ నివాసంతోపాటు కార్యాలయాల్లోనూ ఐటీ, ఈడీ అధికారులు సోదాలు నిర్వహించిన విషయం తెలిసిందే. వివేక్కు చెందిన కంపెనీ అకౌంట్లోని డబ్బు పెద్దమొత్తంలో ఓ సెక్యూరిటీ ఏజెన్సీ అకౌంట్కు ట్రాన్స్ఫర్ అవడం, ఈడీ సూచనమేరకు బ్యాంకు అధికారులు ఆ మొత్తాన్ని సీజ్ చేశారు. అంతకుముందు హైదరాబాద్లోని రామంతాపూర్లో రూ.50 లక్షలు పట్టుబడ్డాయి.






# జానన్న అడుగులో.. అడుగుల మౌతాం

**జయభేరి, సూర్యాపేట :**

జానయ్య యాదవ్ కు అండగా మేము ఉంటామంటూ జేజేలు పలుకుతున్న జనం అనంతారం నుంచి 100 కుటుంబాలు బిఎస్పీ పార్టీలో చేరిక, పెన్ పహాడ్ మండలం అనంతారం గ్రామానికి చెందిన 100 కుటుంబాల సభ్యులు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి శుక్రవారం బిఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ గారి సమక్షంలో బి ఎస్ పి పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి జానయ్య యాదవ్ పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మేకల సంధ్య, పసుపులేటి పద్మ, కొత్త లక్ష్మి, పసుపులేటి జ్యోతి, కొత్త అలివేలు, ఎడ్ల నాగమ్మ, కొత్త జానకమ్మ, చేపూరి సౌమ్య, మేకల రమణ ఎడ్ల శిరీష, స్రవంతి, ఎస్.కె బేగం తదితరులు పార్టీలో చేరారు.



# బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్

## టేకుమట్ల గ్రామం నుంచి 200 మంది బీఎస్పీ పార్టీలో చేరిక

**జయభేరి, సూర్యాపేట :**

సూర్యాపేట నియోజకవర్గ పరిధిలోని సూర్యాపేట రూరల్ మండలం టేకుమట్ల గ్రామానికి చెందిన 200 మంది బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నక్క నగేష్, బుర్రాజు జానయ్య, నిరుడు శ్రీను ల ఆధ్వర్యంలో బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ సమక్షంలో బిఎస్పి పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో దాసరి వెంకన్న, బొడ్డు లింగస్వామి, బంటు యాదయ్య, బొడ్డు చంద్రయ్య, దాసరి కాటమయ్య, బొడ్డు నరసింహ, దాసరి రాజు, దాసరి బాసయ్య, బొడ్డు వెంకటేష్ , బొడ్డు వెంకన్న, నక్క మురళి ల తోపాటు 200 మంది బీఎస్పీ పార్టీలో చేరారు.





సెవెంత్ క్లాస్ పిల్లలకు పాఠం చెప్పిన జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు. శుక్రవారం మధ్యాహ్నం తుంగతుర్తి నియోజకవర్గంలోని నూతనకల్ మండల హెడ్క్వార్టర్లో గల జడ్పీ హెచ్ఎస్ స్కూలును కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. స్కూల్ నందు గల సెవెంత్ క్లాస్ ఏ సెక్షన్ లో పిల్లలతో కలెక్టర్ బోర్డుపై ఇంగ్లీషు పదాలకు అర్థాలను స్పెల్లింగులను విష్ణు ,సంకీర్తనలను కలెక్టర్ స్వయంగా బోర్డుపై రాసి అడిగారు. విద్యార్థిని విద్యార్థులతో కలెక్టర్ ఒక టీచర్ గా వారికి ఇంగ్లీషు పదాల అమరికను వివరించారు. ఉపాధ్యాయులు ఇంగ్లీషు ,సైన్సు ,మ్యాక్స్ సబ్జెక్టులను విద్యార్థులకు చెప్పునప్పుడు విద్యార్థులకు సబ్జెక్టుపై పూర్తి అవగాహన వచ్చేలా గుణాత్మకంగా బోధించాలని కలెక్టర్ తెలిపారు. క్లాస్ టీచర్ ఎండి సాలేహా బేగం ను బోధన విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్.పి. హెచ్.ఎస్ హెచ్ఎం మోతిలాల్ టీచర్లు సిబ్బంది పాల్గొన్నారు.



పాల్వంచ పట్టణానికి చెందిన తూర్పు కాపుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ సిపిఎం టిడిపి సీపీఐ ఎంఎల్ ప్రజా పందా, తెలంగాణ జన సమితి పార్టీలు బలపరిచిన సిపిఐ కొత్తగూడెం నియోజకవర్గ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు....

పాల్వంచ పట్టణానికి చెందిన తూర్పు కాపుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ సిపిఎం టిడిపి సీపీఐ ఎంఎల్ ప్రజా పందా, తెలంగాణ జన సమితి పార్టీలు బలపరిచిన సిపిఐ కొత్తగూడెం నియోజకవర్గ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు....

జయభేరి సినిమా




## ప్రభాస్‌తో బంగార్రాజు బ్యూటీ

యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి కేజీఎఫ్ ఫేం ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహిస్తున్నాడు. సలార్ రెండు పార్టులుగా వస్తుండగా.. Salaar Part 1 Ceasefire డిసెంబర్ 22న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇదిలా ఉంటే ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో యంగ్ పంజాబీ బ్యూటీ సిమ్రత్ కౌర్ స్పెషల్ సాంగ్‌లో మెరువబోతుందన్న అప్‌డేట్ ఇప్పుడు మూవీ లవర్స్‌ను ఖుషీ చేస్తోంది. బంగార్రాజులో కామియో రోల్‌లో మెరిసిన సిమ్రత్ కౌర్.. డర్టీ హరిలో కూడా నటించింది. ఈ ముద్దుగుమ్మ ప్రభాస్‌తో స్పెషల్ సాంగ్ చేస్తుందన్న వార్త ఇప్పుడు నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. కొరియోగ్రఫర్ రాజు సుందరం పర్యవేక్షణలో ఈ సాంగ్ ఉండనుంది. వెకేషన్ తర్వాత ఇటలీ నుంచి హైదరాబాద్ తిరిగొచ్చాడు ప్రభాస్. అయితే ఇంకా సాంగ్ షూట్‌లో జాయిన్ కావాల్సి ఉంది.

## ఆ పాత్ర మేకప్ కోసమే రెండు గంటలు పట్టేది

'సార్.. ఒక సినిమా ఇవ్వండి.. ఒక్కఛాన్స్ ప్లీజ్.. అంటూ అజయ్‌భూపతి వెంటపడ్డాను. చిన్న చిన్న పాత్రలకు నిన్ను తీసుకోలేనని, మంచి పాత్ర వస్తే తప్పకుండా ఫోన్‌చేస్తానని మాట ఇచ్చారు. నటిగా నా పొటెన్షియల్, నా ట్యాలెంట్ ఆయనకు బాగా తెలుసు. సరైన కథ దొరికింది. దానికి తగ్గట్టు మంచి పాత్ర కుదిరింది. వెంటనే నాకు ఫోన్ వచ్చింది. ఈ సినిమా నా కెరీర్‌కే పెద్ద టర్నింగ్ పాయింట్ అవుతుందని నమ్మకంతోవున్నాను' అని పాయల్ రాజ్‌పుత్ అన్నారు. ఆమె కథానాయికగా నటించిన చిత్రం 'మంగళవారం'. అజ్మల్ అమీర్ కథానాయకుడు. అజయ్‌భూపతి దర్శకుడు. ఎం.సురేశ్‌వర్మ, స్వాతిరెడ్డి గునుపాటి నిర్మాతలు. ఈ నెల 17న పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా పాయల్ విలేకరులతో ముచ్చటించారు. 'ఇండియాలో ఇప్పటివరకూ ఇలాంటి కథ రాలేదు. నేను చేసిన శైలూ తరహా పాత్ర కూడా ఎవ్వరూ టచ్ చేయలేదు. కథపరంగా ఇది సున్నితమైన పాయింట్. నా పాత్రలో ఎన్నో ఎమోషన్స్ ఉంటాయ్. సినిమా చూశాక శైలూపై మీకు సింపతీ వస్తుంది' అని పాయల్ అన్నారు. నిజజీవితంలో అస్సలు సంబంధంలేని పాత్రను ఇందులో చేశానని, శైలు పాత్ర గెటప్‌కే రెండుగంటలు పట్టేదని, అలాగే ఆ పాత్ర నుంచి బయటకు రావడానికి ఎక్కువ సమయం పట్టేదని, పదిహేనురోజులపాటు పాత్ర నుంచి బయటకి రాలేకపోయానని పాయల్ చెప్పారు. రాజీపడని నిర్మాతలు, టాలెంటెడ్ టెక్నీషియన్స్ పనిచేసిన ఈ సినిమా తప్పకుండా ఘన విజయం సాధిస్తుందని ఈ సందర్భంగా ఆమె నమ్మకం వెలిబుచ్చారు.





## లక్ తొక్క తొక్కిన మీనాక్షి చౌదరి...

హీరోయిన్ మీనాక్షి చౌదరి గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఈ బ్యూటీ త్రివిక్రమ్ మహేశ్ బాబు సినిమాలో నటిస్తుంది. ఇక ఈ సినిమాతో ఆమె ఫేట్ మారిపోయింది. వరుసగా ఆఫర్లు క్యూ కట్టాయి. అంతేనా రెమ్యూనరేషన్ కూడా పెంచేసింది. ఇక తాజాగా మరో పాన్ ఇండియా సినిమాలో ఛాన్స్ కొట్టేసింది ఈ భామ. మీనాక్షి చౌదరి తెలుగులో సుశాంత్ తో కలిసి ఇచ్చట వాహనములు నిలుపరాదు అనే సినిమాలో హీరోయిన్ గా చేసింది. ఇక ఈ సినిమా తర్వాత రవితేజతో కలిసి ఖిలాడి అనే చిత్రం, అడవి శేష్ నటించిన హిట్ 2 చిత్రంలో మీనాక్షి హీరోయిన్ గా నటించింది. ఈ సినిమా తర్వాతే త్రివిక్రమ్ గుంటూరు కారంలో ఛాన్స్ ఇచ్చాడు. మొదట గుంటూరు కారం సినిమాలో పూజా హెగ్డే హీరోయిన్ గా అనుకున్నారు. కానీ ఆమె తప్పుకోవడంతో.. మీనాక్షి పంట పండింది. మీనాక్షి చౌదరి ఎప్పుడైతే గుంటూరు కారం సినిమాలో ఛాన్స్ కొట్టేసిందో.. అప్పుడే ఈ భామకు ఆఫర్లు క్యూ కట్టాయి. వరుస ఆఫర్లు వస్తున్నాయి. గుంటూరు కారం సినిమా కాకుండా మూడు తెలుగు సినిమాలు, రెండు తమిళ సినిమాలు ఈ భామ చేతిలో ఉన్నాయి. విశ్వక్ సేన్ నటిస్తున్న ఓ సినిమాలో మీనాక్షి హీరోయిన్ గా ఎంపిక అయింది. అంతే కాదు.. వరుణ్ తేజ్ మట్కా సినిమాలోనూ ఈ భామే హీరోయిన్.. ఇక దుల్కర్ సల్మాన్ లక్కీ భాస్కర్ సినిమా, సింగపూర్ సెలూన్ అనే తమిళ సినిమాలో ఈ భామ ఛాన్సు కొట్టేసింది. ఇక దళపతి విజయ్ పాన్ ఇండియా చిత్రం 68లోనూ ఈ భామే హీరోయిన్ గా ఎంపిక అయింది. త్రివిక్రమ్ గుంటూరు కారం సినిమా తర్వాత అల్లు అర్జున్ తో సినిమా చేయనున్నాడు. బిగ్ బాస్ బ్యూటీ షాకింగ్ కామెంట్స్ ఇక ఈ సినిమాలో హీరోయిన్ గా మీనాక్షి చౌదరి ఎంపిక చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇక త్రివిక్రమ్ కు ఓ హీరోయిన్ నచ్చితే... వరుసగా రెండు మూడు సినిమాల్లో ఛాన్స్ ఇస్తాడు అనే విషయం తెలిసిందే. ఇక ఇప్పుడు గుంటూరు కారంలో నటిస్తున్న మీనాక్షికి గురూజీ మరో ఛాన్స్ ఇచ్చాడన్నమాట. ఇక ఈ పుష్ప 2 సినిమా తర్వాత బన్నీ త్రివిక్రమ్ తో కలిసి ఈ సినిమా చేయనున్నాడు. ఇక ఈ సినిమాలో మీనాక్షి చౌదరితో పాటు.. సంయుక్త మీనన్ కూడా నటించనుందట. ఇక ఈ వార్తలో ఎంత నిజం ఉందో తెలియదు కానీ.. సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అధికారిక ప్రకటన వచ్చే వరకు చూడాల్సిందే.



## వాస్తవ సంఘటనల ఆధారంగా

1989లో చిత్తూరుజిల్లా కుప్పం నేపథ్యంలో సాగే కథాంశంతో తెరకెక్కుతున్న చిత్రం 'హరోం హర'. సుధీర్‌బాబు, మాళవికశర్మ జంటగా, జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వంలో సుమంత్ జి.నాయుడు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్ర కథానాయిక మాళవికశర్మ ఫస్ట్‌లుక్‌ని మేకర్స్ విడుదల చేశారు. చీరలో అందంగా, సాంప్రదాయబద్ధంగా కార్తికేయుని సన్నిధిలో నిలబడివున్న మాళవికశర్మ స్టిల్ ఆకట్టుకునేలా ఉంది. వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కుతున్నదని మేకర్స్ చెప్పారు. ఈ చిత్రానికి కెమెరా: అరవింద్ విశ్వనాథన్.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com